
ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 61
శుక్రవారం 23 ఆగస్టు 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD






## అన్నిరంగాల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలం

సరైన సమయంలో కెసిఆర్ ప్రజల్లోకి వస్తారు

పంచాయితీ ఎన్నికల నిర్వహణకు భయపడుతున్న కాంగ్రెస్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

.. వివరాలు 2లో



## రుణమాఫీపై నిజస్వరూపం బయటపడింది

రేవంత్ మోసం..కాంగ్రెస్ పాపంలా మాఫీ

ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదు

జనగామ ధర్నాలో హరీష్ రావు విమర్శలు

.. వివరాలు 2లో

# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం

## అప్పలకుప్పగా మార్చి అనుయాయులకు పంపకం




దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.

పరివారాన్ని కాపాడుకునే పనిలోనే మోడీ

ఇడి కార్యాలయం ముందు ధర్నాలో సిఎం రేవంత్

బిఆర్ఎస్ ఉచ్చులో పడొద్దని రైతులకు సూచన

అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ



హైదరాబాద్,ఆగస్ట్23 : అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో

మిగతా 2 లో

# పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం

యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు


పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

వార్సా,ఆగస్ట్23 : ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత..

### ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు



న్యూఢిల్లీ, ఆగస్టు 22 : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. ఆమెకు గురువారం ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి, తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఆమె కొంతకాలంగా గైనిక్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి

మిగతా 2 లో

# యాదగిరి నర్సన్న కొండపై రుణమాఫీ రాజకీయం!!

యాదగిరి నరసింహుడి చుట్టూ రుణమాఫీ గందరగోళం...!

రుణమాఫీ పందేరంలో నరసింహుడు పావుగా....

బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ రాజకీయం

బీఆర్ఎస్ పాప ప్రక్షాళనం.. మలినమైన గుడిని శుద్ధి చేశామన్న కాంగ్రెస్

నరసింహుని పావుగా మార్చిన వైనంపై ఎడిటర్ కామెంట్



సీఎం రేవంత్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించమని వేడుకుంటూ యాదగిరి కొండపై పూజలు హరీష్ రావు



కొండను శుద్ధి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అతని బృందం...

ఉగ్ర నరసింహుడు కొలువుదీరిన యాదగిరికొండ బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయాలకు వేదికగా మారింది. రుణమాఫీ రాజకీయాలను మరింత గరం...గారంగా మార్చేసింది. రాష్ట్రంలో

**రుణమాఫీ రాజకీయాలు గురువారం యాదగిరిగుట్ట**

శ్రీలక్ష్మీనరసింహని చుట్టు చక్కర్లు కొట్టడంతో మరోసారి గుట్ట గుడి వార్తల్లోకెక్కింది. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో పదుల సంఖ్యలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో తరలివచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరి నరసింహుని పేరుమీద ప్రమాణం చేసి మాట తప్పాడని, అతన్ని క్షమించమని... రాష్ట్రాన్ని సుభిక్షంగా చూడమని శ్రీలక్ష్మీనరసింహున్ని వేడుకునే కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమం ప్రచారం మాధ్యమాల ద్వారా సూపర్ హిట్ కావడంతో దాన్ని చూసి కాంగ్రెస్ అధిష్టానం స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో మాట్లాడడంతో ఆయన రంగంలోకి దిగి కొండపై మలినం జరిగిందని శుద్ధి చేసే కార్యక్రమాన్ని మంది మార్బలంతో పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. ఆ తదుపరి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన బృందంతో టిఆర్ఎస్ నేతలు పాపులని పేర్కొంటూ వారు కొండపైన తిరగడంతో గుడి మలినం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన్నీరు హరీష్ రావు యాదగిరికొండపైకి వచ్చి రాజకీయ కార్యక్రమం చేపట్టినందుకు కేసు నమోదు చేయాలని యాదగిరిగుట్ట పోలీసులను

యాదగిరిగుట్ట ఈవో భాస్కర్ రావు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో హరీష్ రావు పై కేసు నమోదు వార్త కూడా చక్కర్లు కొట్టింది. ఈ పరిణామాలు అన్నిటికీ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం వేదిక కావడం విశేషం.

పంద్రాగస్టులోగా తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేస్తామని యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి పైన ఒట్టు వేసి మాట తప్పిన రేవంత్ రెడ్డినీ క్షమించమని, ప్రమాణం చేసి మాట తప్పడంతో రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వంచనకు గురి చేశాడని హరీష్ రావు తీవ్ర స్థాయి-ంలో మండిపడ్డారు. ఇన్నీ నాటకీయ పరిణామాలకు వేదికగా యాదగిరిగుట్ట గుడి వేదికగా మారు రాష్ట్రంలో వార్తల్లోకి ఎక్కింది. భక్తుల మనోభావాలే లక్ష్యంగా విషయాన్ని తారాస్థాయికి తీసుకుపోవాలన్నదే ప్రధాన ఉద్దేశంగా బీఆర్ఎస్, దాన్ని తిప్పి కొట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ చేసిన నిర్వాకం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహుని గుడిని రాజకీయాల్లోకి లాగడం నేతల లావాపేక్షగా భక్తులు భావిస్తున్నారు. రుణమాఫీ చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు అనేక సభల్లో తేటతెల్లెం చేస్తున్నా ఈ విషయాన్ని మరింత రంజు గా మార్చడానికి బీఆర్ఎస్ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయా న్ని ఎన్నుకున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. శ్రీలక్ష్మీన రసింహుని ఆలయం తెలంగాణ ప్రజలకు ఐకాన్ గా ఉండడంతో బీఆర్ఎస్ సరికొత్త రాజకీయ ఎత్తుగడకు శ్రీకారం పలికింది. ఎక్కడ లేని విధంగా యాదగిరిగుట్టకు తన్నీరు హరీష్ రావు ఎమ్మెల్యేలు

**ఎడిటర్ కామెంట్**



గొట్టిపర్తి భాస్కర్, చీఫ్ ఎడిటర్

కాలేరు వెంకటేష్, మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్ తదితర హైదరాబాదు నగర ఎమ్మెల్యేల బృందంతో పెద్ద కాన్వాయ్ తో యాదగిరి కొండపైకి చేరు కోవడంతో మొదలైన రాజకీయ సందడి గొంగిడి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నేతలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే వరకు అంటే రాత్రి తొమ్మిది గంటల వరకు గుట్ట లో రాజకీయం రంజుగా కొనసాగింది. రుణమాఫీ పేరుతో రాజకీయ లబ్ధి ఏజెండాగా మొదలైన లొల్లి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశ మైంది.

**గుట్ట గుడిని శుద్ధి చేసిన బీర్ల**

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇతర స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కానుగు బాలరాజు గౌడ్, మధుసూదన్ రెడ్డి, గుండ్లపల్లి భరత్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ యాదగిరిగుట్టపై తిరిగి మలినం చేశారని పేర్కొంటూ గుట్ట గుడి ఆలయ పరిసరాలను నీటితో కడిగి శుద్ధి చేసే కార్యక్రమం నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోపించారు. రైతులకు అందరికీ రుణమాఫీ జరుగుతున్నదని



కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చర్యలు తీసుకోవాలని గుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టిఆర్ఎస్ నాయకులు గోంగిడి మహేందర్ రెడ్డి

ఇది సహించని బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని వారు ఆరోపించారు.

**తన్నీరు హరీష్ రావు దేశపతి శ్రీనివాస్ లపై గుట్ట పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్. భాస్కరరావు, తన్నీరు హరీష్ రావు దేశపతి శ్రీనివాస్, గొంగడి సునీత తో పాటు వారి వెంట తెచ్చుకున్న ఒక అర్చకునిపై కొండపైన పూజలు చేయడం యాదాద్రి దేవస్థానం నిబంధనలకు విరుద్ధమని ఆలయ పవిత్రతకు భంగం కలిగిందని పేర్కొంటూ యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ లో కీలక నేతగా ఉన్న తన్నీరు హరీష్ రావు మిగతా ముగ్గురి పైన భారతీయ న్యాయ సంహిత లో పేర్కొన్న సెక్షన్లు 192, 352, 353 మే-రకు నలుగురు పైన యాదగిరిగుట్ట పట్టణ సీఐ ఎన్. రమేష్ కేసులను నమోదు చేశారు. ఈ విషయం ప్రచారం మాధ్యమాల ద్వారా విపరీతమైన ప్రచారానికి నోచుకోవడంతో బీఆర్ఎస్ నేతలు కూడా స్పందించారు. మాపై ఏవిధంగానైతే కేసులను నమోదు చేశారో కొండపైన రాజకీయ ఉద్దేశంతో శుద్ధి కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే పైన కూడా కేసు నమోదు చేయాలని వీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి యాదగిరిగుట్ట పట్టణ సీఐ ని కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు ఏది ఏమైనా రుణమాఫీ రాజకీయం లక్ష్మీ నరసింహను చుట్టూ చుట్టుకున్నట్లుగా భక్తులు పరిశీలకులు భావిస్తున్నారు రాజకీయ లాభం కోసం ఎత్తులకు పైఎత్తులతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని రచ్చ చేయడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు ఒకరు పాపప్రక్షాళనమంటే మరొకరు మలినం చేశారని కొండెక్కి రాజకీయాలు చేస్తున్నారని అసలు కొండ ఎక్కకుండా ఇలాంటి విషయాల్లో కట్టడి చేసే చట్టాలు తేవాలని నిజమైన భక్తులు కోరుతున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
23 ఆగస్టు
2024





# దేశానికి గుదిబండగా మోడీ ద్వయం



**మొదటి పేజీ తరువాయి**

భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని మ ండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయం లో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము

18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్దం. నెక్ట్స మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు.. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రు-ణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉ ందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. 'ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డిపడ్డారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు

### ప్రయాణికులను దింపేసి చెక్ చేసిన అధికారులు




ముంబై,ఆగస్ట్23 : ఇటీవల కాలంలో దేశంలో బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. అనేక ప్రాంతాల్లో స్కూల్స్, మాల్స్, ఆస్పత్రులు, విమానాల్లో బాంబులు ఉన్నాయని బెదిరింపులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఎయిరిండియా విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను హడావుడిగా విమానం నుంచి దించేశారు. విమానంలో బాంబు ఉందన్న సమాచారం అందిన వెంటనే అధికారులతోపాటు ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది. గురువారం ముంబై నుంచి తిరువనంతపురం వెళ్తున్న విమానానికి ఈ ముప్పు రావడంతో తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పూర్తి అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటలకు విమానాన్ని విమానాశ్రయంలో ల్యాండ్ చేసి, ఐసోలేషన్ బేకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులను విమానం నుంచి బయటకు పంపించినట్లు చెప్పారు. విమానం తిరువనంతపురం విమానాశ్రయానికి చేరుకోగానే పైలట్ బాంబు బెదిరింపు గురించి తెలియజేసినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

అయితే బెదిరింపు గురించి ఎవరు సమాచారం ఇచ్చారనే దానిపై ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సమాచారం ప్రకారం ఫ్లైట్ 657 ముంబై నుంచి బయలుదేరింది. ఆ తర్వాత అందులో బాంబు ఉన్నట్లు బెదిరింపు వచ్చింది. అయితే బెదిరింపులో నిజం ఎంత అనేది తెలియాల్సి ఉంది. దీని గురించి విచారణ జరుగుతోంది. విమానాన్ని తిరువనంతపురం విమానాశ్రయంలో దించారు. బాంబు బెదిరింపు రావడంతో పూర్తి ఎమర్జెన్సీని ప్రకటించామని తిరువనంతపురం ఎయిర్-పోర్టు నుంచి తెలిపారు. ఇదిలావుంటే ఇటీవల గుజరాత్, పంజాబ్, అస్సాంలోని మూడు మాల్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. బెదిరింపు అనంతరం మాల్‌ను ఖాళీ చేయించి విచారణ చేపట్టారు. పంజాబ్‌లోని మాల్‌లో విచారణలో అనుమానాస్పదంగా ఏమీ కనుగొనబడలేదు. దీని తర్వాత అదే రోజు సూరత్‌లోని మాల్‌ను పేల్చివేస్తామని బెదిరింపు వచ్చింది. పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆ తర్వాత మాల్‌ను పరిశీలించారు. కానీ ఏం లభించలేదు. అయితే వీటిని ఆకతాయి యు-వత చేస్తున్నారా లేదా వేరే ఎవరైనా చేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది.

## పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం



**మొదటి పేజీ తరువాయి**

ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ' చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

# అన్నిరంగాల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలం

హైదరాబాద్,ఆగస్ట్23 : కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు విమర్శించారు. సర్కార్ వైఫల్యాలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని.. సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలకు వెళ్తుందని అనుకోవడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. 'బీసీ కులగణన చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ చెప్పింది. సెప్టెంబర్ రెండో వారం నుంచి హామీ అమలుచేయాలని నిరసనలు తెలుపుతాం. సంపూర్ణ రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. మేం అడగకపోతే ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు. రైతులు తిరగబడతారనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిరలో ఇవాళ జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. భట్టి చెప్పినట్లు రైతుల ఖాతాల్లో కేవలం రూ.7 వేల 500 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. బీఆర్ఎస్ సర్కార్ దిగిపోయే సమయానికి రెవెన్యూ మిగులు రూ.5 వేల 300 కోట్లు ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ మిగులుపై ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడి విషయాన్ని పక్కదోవ పట్టించారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ సంస్థలను కేసీఆర్ తెలంగాణలో అడుగుపెట్టనివ్వలేదని కేటీఆర్ అన్నారు. 'అదానీ విషయంలో రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి తేడాలు ఉన్నాయి. ఆయనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. అదానీ కంపెనీతో పాత బస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న చోట అదానీ కంపెనీకి అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణ తల్లి అంటే అందరికి రోల్ మోడల్. సెక్రటేరియట్ ముందు రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యమైన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ బిడ్డ అంజయ్యను అవమానించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఎలా పెడతారు. తెలంగాణ చరిత్రలోంచి కేసీఆర్‌ని ఎవరూ చెరిపేయలేరు. ముఖ్యమంత్రిగా రేవంత్ సాధించిన రికార్డ్ ఏదైనా ఉందా అంటే అది ఢిల్లీకి వెళ్లడమే. సీఎంగా ఇప్పటివరకు ఆయన 20 సార్లు దేశరాజధానికి వెళ్లారు. ఇదొక్కటే రేవంత్ సాధించిన ఘనత' అని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రం సిద్ధించినా.. కాంగ్రెస్ పాలనలో పరాయి పాలకుల ఛాయలు కనిపిస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. 'అసెంబ్లీ మీడియా సలహాదారు ప్రసన్న కుమార్, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వి, తెలంగాణ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షుడు.. వీళ్లందరు ఏ రాష్ట్రానికి చెందిన వారు? కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఒక్క రాజ్యసభ సభ్యుడు దొరకలేదా? అభిషేక్ మను సింఘ్వి తెలంగాణ గురించి మాట్లాడితే ఎనిమిది మంది ఎంపీలు ఏం చేస్తారు? మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ ఒక్క సీటూ మాదిగలకు ఇవ్వలేదు' అని కేటీరామారావు విమర్శించారు.

## రుణమాఫీపై నిజస్వారూపం బయటపడింది

జనగామ,ఆగస్ట్23 : రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని,మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాల ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రు-ణమాఫీ చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయిందా? అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది?

రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తాం. ఆయన వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సో కాల్డ్ ప్రజాపాలనలో నాయకులు, జర్నలిస్టులపై దాడులు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గళాలను రేవంత్ సర్కారు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. తిరుమలగిరి పట్టణంలో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్ పిట్ట బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక, రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేసే దాకా పోరాటం కొనసాగిమని తెలిపారు. ఎక్కడిక్కడ నిలదీస్తామని చెప్పారు.

## ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత..

**మొదటి పేజీ తరువాయి**

తోడు ఇటీవల వైరల్ జ్వరం బారినపడ్డారు. జూలై 16న తొలిసారిగా కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె మళ్లీ ఆమె అస్వస్థతకు గురైనట్టు తెలిసింది.

జైలు వైద్యుల సూచన మేరకు గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో అధికారులు ఆమెను ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కవిత భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి జైలుకు తరలించారు. ఆమె సుమారు ఐదున్నర నెలల నుంచి జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు. బెయిల్ విషయంలో ట్రయల్ కోర్టుతో పాటు హైకోర్టులో కూడా ఆమెకు నిరాశే ఎదురైంది. ఈ నెల 27న ఆమె బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
23 ఆగస్టు
2024





# స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో డ్రై రైస్ పంపిణీ

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి రమేష్





సంగా రెడ్డి, రోమింగ్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి రమేష్ చేతుల మీదుగా టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం లో భాగంగా మహిళ సెక్స్ వర్కర్స్ మరియు ట్రాన్స్ జెండర్స్ లోని రేషన్ కార్డు లేనివారికి డ్రై రైస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ కార్యదర్శి శ్రీ రమేష్ గారు మాట్లాడుతూ సెక్స్ వర్కర్స్ మరియు ట్రాన్స్ జెండర్స్ సమైక్యపరిచి ప్రభుత్వం ద్వారా అందవలసిన కార్యక్రమాల గురించి తెలుపుతూ ప్రభుత్వం ద్వారా అందించే నాణ్యమైన సేవలు అందుకోవాలి తమ తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని తెలిపినారు. అదేవిధంగా స్కోప్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ ఉప్పలయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని మరియు హెచ్ఐవి తో బాధపడుతున్న వారి పిల్లలకు మిషన్ వాత్సల్య ప్రోగ్రాం కింద 18 సంవత్సరాల లోపు వారి పిల్లలకు వారికి నెలకు నాలుగు వేల రూపాయల స్కాలర్షిప్స్ ప్రభుత్వం అవకాశం ఉన్నది . కాబట్టి ఈ స్కీమును సద్వినియోగం చేసుకోగలరని మరియు తెలియని వారికి తెలియజేయవలసిందిగా కోరుచున్నాము అన్నారు .

తదనంతరం సెక్స్ వర్కర్స్ కి మరియు ట్రాన్స్ జెండర్స్ కి డ్రై రైస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై సూపెరడెంట్ మురళీకృష్ణ గారు స్కోప్ సంస్థ ప్రతినిధులు ప్రోగ్రామ్ మేనేజర్ దుర్గప్రసాద్, జి ఎన్ ఎం జ్యోతి,ఎం ఎన్ డి మౌనిక, అవుట్ రిచ్ వర్కర్స్ చంద్రకళ, రాణి శాంతి, నాగిన, ప్రేమిలా ఎలీషా,రమేష్ సావిత్రి, కవిత కె ఎస్ సి ఎఫ్ కోఆర్డినేటర్ కె . మానయ్య రామా గౌడ్ సవిత తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ జన్మదిన సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం



నకిరేకల్ ఆగస్టు 22( రోమింగ్ న్యూస్) : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత జిల్లా కార్యదర్శి దుప్పలపల్లి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు ముఖ్య అతిథులుగా అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ ఉపాధ్యక్షుడు అల్వాల నంద కిషోర్ గంధ మల్ల జానయ్య గౌడ్ పగిళ్ల వెంకన్న చిరంజీవి అభిమానులు కొండ సతీష్ పగిళ్ల నాగరాజు కట్టంగూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# నిత్య అన్నదాన పథకానికి విరాళాలు



శ్రీశైలం ,ఆగస్టు 22 ( రోమింగ్ న్యూస్ ) శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ.1,01,116/-లను శ్రీ పి. శేషగిరిరావు చీమకుర్తి, ప్రకాశం జిల్లా వారు అందజేశారు. మరియు శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ.1,00,116/-లను శ్రీ బి. పునీత్ కుమార్ , గుంతకల్ వారు అందజేశారు. ఈ ఇరువురు మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## హుండీల లెక్కింపు:



శ్రీశైలం, ఆగస్టు 22 ( రోమింగ్ న్యూస్ ) : ఈ రోజు (22.08.2024)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,22,53,862/-లు నగదు రాబడిగా లభించింది.
ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 20 రోజులలో ( 02.08.2024 నుండి 22.08.2024 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 150 గ్రాముల, 100 మిల్లీగ్రాముల బంగారం, 5 కేజీల, 250 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 746 యుఎస్ఏ డాలర్లు, 20 యూరోలు, 1- 125- కెనడా డాలర్లు, 70 యుకె పౌండ్స్, 26 సింగపూర్ డాలర్లు, 50 మలేషియా రింగిట్స్ యూ.ఏ.ఈ ధిర్హామ్స్ 2 %-% ఖతార్ రియాల్స్, 1 - ఓమన్ రియాల్స్, 50- ఆస్ట్రేలియా డాలర్లు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ డి. పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, పాల్గొన్నారు. ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుని కలిసిన శ్రీశైలం ఎమ్మెల్యే



శ్రీశైలం, ఆగస్టు 22 ( రోమింగ్ న్యూస్ ) శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు బుధవారం సచివాలయంలోని సీఎంవో కార్యాలయం నందు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి నియోజకవర్గ సమస్యలను విన్నవించారు.
ఆత్మకూరు పురపాలికలో ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు రూ.116 కోట్లతో చేపట్టిన నాన్ అమృత్ పథకం పనుల వేగవంతం, సున్నిపెంట గ్రామ త్రాగునీటి సమస్య పరిష్కారం మరియు ఇతర నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి పనుల గురించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి విన్నవించారు. తక్షణమే స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి గారు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో దీప్తి తాసిల్దార్ కి వినతి పత్రం



శ్రీశైలం, ఆగస్టు 22 ( రోమింగ్ న్యూస్ ) శ్రీశైలం మండల దీప్తిల్ తహసీల్దార్ గారికి ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశీర్వాదం శ్రీశైలం మండలంలో సమస్యలు పరిష్కరించాలని, కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం లో ఉన్న కొత్తపేట,పాతాళ గంగ, మేకల బండ, మాణిక్యమస్తుల, అటకేశ్వరం, శిఖరం,ఈ ప్రాంతాల్లో పూరి గుడిసెల్లో నివాసముంటున్న వారు మంగళవారం రాత్రి కురిసిన వర్షాల వల్ల వారి ఇళ్లల్లోకి నీరు చేరి తినుబండారాలు,వస్తువులు, బట్టలు, నీటిలో కొట్టుకొని పోయాయి, వారి గుడిసెలు కూలిపోయాయి. నిరాసితులైన పేద వర్గానికి సంబంధించిన వారికి దేవస్థానం ఈవో , ఐటీడీఏ పివో, జిల్లా కలెక్టర్ గారు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే గారు భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించేలా చర్యలు చేపట్టాలని , శ్రీశైలం మండలంలో 32 వేలకు పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. ఇప్పుడు మంచినీటి సమస్య తలెత్తుతూ ఉంది గత పది రోజులుగా కొన్ని కాలనీలలో మంచినీరు రాకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి బలమైన కారణం మోటార్లు అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరత పరివేక్షణ లేకపోవడం. కృష్ణ నది నుండి మురికి నీటిని ఫిల్టర్ చేయకుండా డైరెక్ట్ గా సరఫరా చేస్తున్నారు ఆ నీటిని ప్రజలు త్రాగడం వలన టైఫాడు, మలేరియా జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మంచినీటిని శుభ్రపరచి నీళ్లు సరఫరా చేయాలని నీటి సమస్యను పరిష్కరించాలని. ఆత్మకూరు, శ్రీశైలం ఘాట్ రోడ్లను విస్తీర్ణం చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండాచూడాలి, ప్రజల ప్రాణాలను కాపాడాలి.
మీద్వారా జిల్లా ఉన్నత అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. స్పందించిన దీప్తి తాసిల్దార్ ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఐఎఫ్టియు మండల అధ్యక్షుడువై శీను,పి మల్లికార్జున, శివాని, మల్లమ్మ, గడ్డం చెన్నయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు



కేసముద్రం ఆగస్టు 22 (రోమింగ్ న్యూస్): గుడుంబా రహిత జిల్లాగా మహబూబాబాద్ ను చూడాలని ఎస్పి రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం కాశీరాం తండాలో గుడుంబా స్థానాలపై ఎస్సై మురలీధర్ రాజ్ మరియు సిబ్బంది తో దాడులను నిర్వహించి గుడుంబా పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.మరియు గంజాయి, గుట్కా,సైబర్ నేరాలపై,డయల్ 100 మహిళల భద్రత మరియు రోడ్డు భద్రత నూతన చట్టాలపై అవగాహన కల్పించిన ఎస్సై మురలీధర్ రాజ్ ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీ

కేసముద్రం ఆగస్టు 22 (రోమింగ్ న్యూస్):
కేసముద్రం మండలం ఉప్పరపల్లిలో గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో పట్టపగలే చోరీ బంగారం అపహరణ ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై మురలీధర్ రాజ్ పోలీసులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి సమాచారం తెలియాల్సింది

# అనాధ ఆశ్రమంలో సరుకుల పంపిణి



కేసముద్రం ఆగస్టు 22 (రోమింగ్ న్యూస్):
కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి కుమార్తె అపూర్వ రెడ్డి జన్మదినము సందర్భంగా మహబూబాబాద్ లోని దివ్య కృప చిల్డ్రన్స్ హోమ్ లో అనాధ పిల్లల మధ్యన అపూర్వ రెడ్డి కేకు కట్ చేసి జన్మదినం జరుపుకున్నారు అందులో ఉన్న అనాధ పిల్లలందరికీ ఒక నెలకు సరిపడా 5000 రూపాయల విలువగల నిత్య అవసర సరుకులు వస్తువులు మరియు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో స్పాన్సర్ మరియు క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి,ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ,ఫాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, కొలిపాక గోపీ,కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి,లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా క్లబ్ సెక్రటరీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ మా పాప జన్మదినం మీ మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది మీరు కూడా చాలా చక్కగా చదువుకొని ఉన్నత స్థితికి చేరి తిరిగి ఈ అనాధాశ్రమం కు మీరు సహాయం చేసే స్థితికి రావాలని కొనియాడారు ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ మాట్లాడుతూ కేసముద్రం మండల క్లబ్బుకు 20 కిలోమీటర్ల దూరం ఉన్న మహబూబాబాద్ అనాధాశ్రమంనకు వచ్చి క్లబ్ తరఫున సేవ చేయడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని కొనియాడారు అలాగే ఆశ్రమం నిర్వాహకులు కూడా మీలాంటివారు మా ఆశ్రమమునకు వచ్చి సహాయం చేయడము చాలా సంతోషదాయకమని అన్నారు కార్యక్రమమునకు హాజరైన వారందరికీ అపూర్వ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
23 ఆగస్టు
2024





# బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల పరస్పర రాళ్ళ డాడి

## తిరుమలగిరిలో ఉద్రికత్త పరిస్థితి

## ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు



సూర్యాపేట,ఆగస్ట్ 23 : తిరుమలగిరిలో ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాళ్ళ డాడి చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. రుణమాఫీపై బీఆర్ఎస్ ధర్నా చేస్తుండగా.. వారికి కౌంటర్ గా సీఎం ఫ్లెక్సీకి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ నేతలను అడ్డుకున్నారు. మాట మాట పెరగడంతో ఇరు పార్టీ నేతలు దాడికి దిగారు. ఈ దాడితో పోలీసులు అప్రమత్తమయ్యారు. దాడులకు పాల్పడిన వారిని అక్కడి నుంచి చెదరగొట్టారు. మరికొందరిని అదుపులో తీసుకున్నారు. అయితే ఈనేపథ్యంలో తమ పార్టీ నేతలను పరామర్శించేందుకు జగదీష్ రెడ్డి బయలు దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు సూర్యాపేట జిల్లాలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని అడ్డుకున్నారు. తిరుమలగిరికి వెళ్లొద్దని జగదీష్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. శాంతి భద్రతల సమస్య వస్తుందని జగదీష్ రెడ్డికి పోలీసుల విజ్ఞప్తి చేశారు. పోలీసుల సమక్షంలోనే తమ పార్టీ కార్యకర్తల పై దాడి జరిగిందనీ జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరుగుతుంటే ఏం చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ చౌరస్తాలో ధర్నా లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న తిరుమలగిరి బీఆర్ఎస్ శిబిరం పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నామన్నారు. రేవంత్ డైరెక్షన్ లోనే బీఆర్ఎస్ పై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు. హామీల అమలు విఫలం కప్పిపుచ్చుకునేందుకే దాడులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మోసాలు బయటపడకుండా ఉండేందుకు హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల సమక్షంలోనే శిబిరాన్ని కూల్చివేశారు. కాంగ్రెసుతో కలిసి పోలీసులు పనిచేస్తిన్నట్లుగా ఉందన్నారు. రుణమాఫీ పై ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన లేదన్నారు. చెయ్యని రుణమాఫీకి కాంగ్రెస్ ప్రచారాలతో డంబాచారాలకు పోతుందన్నారు. రుణమాఫీ పై రైతులు స్వచ్ఛందంగా ఆందోళనలు చేస్తున్నారన్నారు. స్వయానా మంత్రులే పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని చెబుతున్నారని తెలిపారు. దాడులు చేసి రెచ్చగట్టాలని చూస్తున్నారన్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల కోసం అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతాంగానికి న్యాయం జరిగే వరకు ఎన్ని దాడులు చేసినా మా పోరాటం ఆగదన్నారు.

## హసీనాను మాకు అప్పగించండి..

### భారత్‌ను కోరిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ

న్యూఢిల్లీ,ఆగస్ట్ 22 : షేక్ హసీనా ప్రస్తుతం భారత దేశంలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్‌ను కోరింది. హసీనాపై బంగ్లాలో హత్యా అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయని తెలిపింది. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను డిమాండ్ చేసింది. షేక్ హసీనాకు పొరుగు దేశం ఆశ్రయం కల్పించడం విచారకరం. ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించండి. పలు కేసుల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బీఎన్‌పీ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళనలో బంగ్లాదేశ్ అట్టుడికిపోయింది. ఈ అల్లర్లలో వందల మంది ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. వారి కుటుంబ సభ్యుల మరణాలకు హసీనా కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. హసీనాపై ఇప్పటి వరకు 31 కేసు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలు కూడా ఉన్నాయి. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు కూడా ఆమెకు నమోదైంది. బంగ్లాదేశ్ అల్లర్ల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన హసీనా కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు సాజీత్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ సోదరి షేక్ రెహానాను హత్య కేసుల్లో నిందితులుగా చేర్చారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను హసీనాను తమ దేవానికి అప్పగించాలని డిమాండ్ చేసింది.

## రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

### *బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పత్రికలో కథనం చదివా*

### *కావాలంటే దానిని చూపించడానికి సిద్ధం*

### *మెదక్ ఎంపి రఘునందన్ రావు ప్రకటన*

హైదరాబాద్,ఆగస్ట్22 : లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గతంలోనే పెళ్లి అయినట్లుగా సమాచారం ఉందని మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి పెళ్లి అయిందని బంగ్లాదేశ్ వార్తాపత్రిక బ్లిట్జ్‌లో వార్త వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ పత్రికలో రాహుల్‌తో ఉన్న అమ్మాయి ఎవరని రఘునందన్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ విదేశీ జర్నలిస్టులు రాసిన పత్రికలనే నమ్ముతారు. అందులో వార్తలు రాసే వ్యక్తి ఒక షేర్స్ బ్రోకర్. హిండెన్ బర్గ్ నమ్మిన రాహుల్ బంగ్లాదేశ్ బ్లిడ్జ పేపర్‌ను కూడా నమ్మాలి. ఆ పేపర్‌లో రాహుల్ గురించి స్పష్టంగా రాశారు. కాంగ్రెస్ నేతలు హిండెన్ బర్గ్‌ను నమ్మితే నేను బ్లిట్జ్‌ను నమ్ముతా. అందులో ప్రచురితమైన ఫొటోలో రాహుల్‌తో ఉన్న అమ్మాయిలు ఎవరు? రాహుల్ పెళ్లి చేసుకున్నారా? లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా అనేది తేలాలి. సీఎం రేవంత్.. రాహుల్ అపాయింట్మెంట్ ఇప్పిస్తే నేను ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కి బ్లిట్జ్ పేపర్ చూపిస్తానని అన్నారు. అదానీ తప్పుడు వ్యక్తి అయితే ఆయనతో ఒప్పందాలు ఎందుకు చేసుకున్నారు? సెబీ ఛైర్మన్ అయితే షేర్స్ కొనకూడదా? హిండెన్ బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని పరిశీలించిన సుప్రీం కోర్టు ఎక్కడా అవకతవకలు జరగలేదని తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు అదానీతో ఒప్పందాలు చేసుకుంటారు. కానీ వాళ్ళ పార్టీ నేతలు మాత్రం అదానీ వ్యాపారాన్ని ప్రశ్నిస్తారు. మా తమ్ముడు దందా చేయొద్దా అని సీఎం రేవంత్ అంటున్నారు. ముందు దందా అని దేన్ని అంటారో సీఎం తెలుసుకోవాలి. అక్రమ పనులను దందా అంటారు. బాంబే రెడ్ లైట్ ఏరియాకి వెళ్తే దందా అంటే ఏంటో చెప్తారు. ప్రధాని మోదీపై ఇష్టానుసారంగా మాట్లాడిన బీఆర్ఎస్‌కు ఏ గతి పట్టిందో, కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని రఘునందన్ విమర్శించారు.

## రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

### రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలసి ఆందోళనలు

### గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది

### చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

హైదరాబాద్,ఆగస్ట్ 23 : రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్మోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టా÷-గ్గ÷ట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్

### డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ

హైదరాబాద్,ఆగస్ట్ 23 : తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్- 2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.-

## అత్యాచార కేసుల్లో 50 రోజుల్లో శిక్ష పడాలి

### కోల్‌కతా ఘటనపై నిరసనలపై అభిషేక్ బెనర్జీ

కోల్‌కతా,ఆగస్ట్ 23 : అత్యాచార కేసుల్లో 50 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి, దోషులకు శిక్షపడేలా చట్టాలు రావాలని టీఎంసీ అగ్రనేత అభిషేక్ బెనర్జీ అన్నారు. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచార ఘటనపై నిరసనలు వ్యక్తమవుతోన్న తరుణంలో.. దేశంలో ఆ తరహాలో ఎన్నో కేసులు వెలుగు చూశాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. 'పది రోజులుగా ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జరిగిన ఘటనపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం కావాలంటూ వైద్యులు, ఇతరులు రోడ్లపై నినదిస్తున్నారు. ఈ దిగ్భ్రాం÷-రతికర నేరానికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లపై ఉన్న సమయంలోనే దేశంలో అలాంటివి మరో 900 కేసులు వెలుగులోకి వచ్చాయి. రోజూ 90 అత్యాచార కేసులు నమోదవుతున్నాయి. వీటిని నిరోధించడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. కేవలం వాగ్దానాలకే పరిమితం కాకుండా 50 రోజుల్లోగా విచారణలు పూర్తయి శిక్షలు ఖరారయ్యేలా కఠిన చట్టాలు రావాలి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి' అని పోస్టు పెట్టారు.

## బిఆర్ఎస్ హయాంలో రైతులకు సమస్యలు లేవు

### కాంగ్రెస్ రాగానే అన్నీ సమస్యలే

### రుణమాఫీ సక్రమంగా అమలు చేయలేదు

### పాలమూరులో శ్రీనివాసగౌడ్, వనపర్తిలో నిరంజన్ ధర్నా

మహబూబ్‌నగర్,ఆగస్ట్ 23 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకి సకాలంలో రుణమాఫీ, రైతు బంధు, విత్తనాలు అదజేశాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా తప్పుడు హామీలను చూసి రైతులు మోసపోయారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ(ఒనీజీని లిజీతిల।స) చేయాలని తెలంగాణ కూడలిలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన హామీలని మరిచిందన్నారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద వోట్లు పెట్టి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం రకరకాల ఆంక్షలు పెడుతూ కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసారని తెలిపారు. రుణమాఫీ కాలేదని.. రైతు బంధు రాలేదని.. కనీసం పిండి సంచులు కూడా అందటం లేదని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బ్యాంకుల వద్ద రైతులు ఆందోళన చేస్తుంటే తిన్నది అరుగాక చేస్తున్నారని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడుతున్నారని అనడం వారి అహంకారానికి నిదర్శమన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన చేస్తుంటే రాజకీయ దీక్షలు అంటున్నారు. పది ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలంగాణ అభివృద్ధి చేస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను వెన్నక్కి తీసుకుపోయే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు. రుణమాఫీతో రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు, చేసిన మాఫీకి, ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతన లేదని మండిపడ్డారు. కేసీఆర్‌ను నమ్మినంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు. కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు. రైతులే రుణమాఫీ మాట మారుస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు మెడలు వంచుతారన్నారు. రైతుల ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు

### మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు గుర్తింపు

### ఏపీలో రెండు నకిలీ యూనివర్సిటీలు గుర్తించిన యూజీసీ

న్యూఢిల్లీ,ఆగస్ట్ 22 : దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్లు యూజీసీ గుర్తించింది. మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు యూజీసీ తన ప్రకటనలో వెల్లడించింది. వాటిలో ఏపీకి సంబంధించి రెండు యూనివర్సిటీలు ఉన్నట్లు గుర్తించింది. గుంటూరులోని కాకుమానివారితోటలోని క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా.. ఈ రెండు యూనివర్సిటీలను నకిలీవిగా యూజీసీ ప్రకటించింది. ఇలాంటి నకిలీ వర్సిటీలకు డిగ్రీలు ప్రదానం చేసే అధికారం లేదని, ఈ విద్యా సంస్థలు ఇచ్చిన ధ్రువపత్రాలు చెల్లుబాటు కావని యూజీసీ పేర్కొంది. మరోవైపు యేటా యూజీసీ నకిలీ యూనివర్సిటీలను ప్రకటిస్తున్నా, ఉన్నత విద్యాశాఖ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. కనీసం వాటి యజమానులను పిలిచి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళనాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతో యధేచ్చగా కోర్సులు నిర్వహిస్తున్నారు. వన్ సిట్టింగ్‌లోనే డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజాలను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే అవి నకిలీ యూనివర్సిటీలని తెలియని చాలామంది విద్యార్థులు వాటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. తీరా డబ్బు, సమయం వెచ్చించి చదివిన తర్వాత ఆ ధ్రువపత్రాలు చెల్లవని చెబుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యా శాఖ, ఉన్నత విద్యా మండలి నకిలీ విశ్వవిద్యాలయాలపై దృష్టి పెట్టాలని, వాటిని ప్రక్షాలన చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
23 ఆగస్టు
2024






## స్వామీ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు

### యాదాద్రిలో పూజలు చేసిన హరీష్ రావు

యాదగిరిగుట్ట,ఆగస్ట్ 23 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు దర్శించుకున్నారు. రైతులకు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో ఆయన యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట ఇచ్చి తప్పినందుకు పరిహార పూజలు చేశారు. రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 'స్వామీ.. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు.. తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని' వేడుకున్నానన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆలేరు బయల్దేరారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులో నిర్వహించనున్న ధర్నాలో ఆయన పాల్గొంటారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగడి సునీత, బూడిద బిక్షమయ్య తదితరులు ఉన్నారు.

## మంచిర్యాలలో హైటెక్ వ్యభిచారం

### గుట్టురట్టు చేసిన స్థానిక పోలీసులు.. దాడి చేసి పలువురి అరెస్ట్

మంచిర్యాల,ఆగస్ట్ 23 : మంచిర్యాల నగరం నడి బొడ్డున గత కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న హైటెక్ వ్యభిచార రాకెట్ ను మంచిర్యాల పోలీసులు గుట్టురట్టు చేసారు. మంచిర్యాల కేంద్రంలోని ఏసీపీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రకాష్ వివరాలను వెల్లడించారు. ఎల్ఐసీ ఆఫీసు సమీపంలో ఇంట్లో గత కొంత కాలంగా అత్యంత గోప్యంగా నడుస్తున్న ఈ వ్యభిచారం గృహంపై మంచిర్యాల సీఐ బన్సీలాల్ తన సిబ్బందితో చాకచక్యంగా దాడి చేసి కొంత మంది విటులను అదుపులో తీసుకున్నారని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణం చున్నం భట్టి వాడకు చెందిన కరుణాకర్ అనే వ్యక్తి షార్ట్ ఫిల్మ్ పేరుతో ఆర్థికంగా ఈబ్బందులు
ఎదుర్కొంటున్న అందమైన యువతులను మాయమాటలతో మోసం చేసి వారిని వ్యభిచారంలోకి దింపి వారి జీవితాలను రోడ్డు పాలు చేస్తున్నాడని తెలిపారు. కరుణాకర్ బెల్లంపల్లి కి చెందిన మరో వ్యక్తిని మేనేజర్ గా పెట్టుకొని అతని ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల వారికి వాట్సప్ ద్వారా ఈ అమ్మాయిల ఫోటోలు షేర్ చేస్తూ వ్యభిచార గృహం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మంచిర్యాల సీఐ బన్సిలాల్ చాకచక్యంగా దాడి చేసి ఏడుగురు విటులను అరెస్టు చేశారు. వారు నవీన్ బెల్లంపల్లి, దేవ పోషమల్లు, గండి రమేష్ రామకృష్ణ పూర్, కొలిపాక రాజశేఖర్ హామలివాడ, గొల్లపల్లి శేఖర్, నస్పూర్ తో పాటు రూ.12 వేల రూపాయలను, ఏడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

## బిఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక సంక్షోభం

### కాంగ్రెస్ అందులోంచి బయటపడలేకపోతోంది

### సిపిఐ కార్యదర్శి కూనంనేని వెల్లడి

హనుమకొండ,ఆగస్ట్ 23 : బీఆర్ఎస్ సృష్టించిన సంకోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు గురువారం నాడు నిర్వహించారు. ఈ సమావేశాలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ.. చైతన్య వంతంగా పార్టీని బలోపేతం చేయడానికి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 25 నాటికి సీపీఐ వందేళ్లు పూర్తి చేసుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన సంకోభం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం బయట పడలేక పోతుందని అన్నారు. రుణమాఫీ వందశాతం అమలు కాలేదని ప్రజల నుంచి వినిపిస్తుందని చెప్పారు. ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకోవద్దని కోరుకుంటున్నామని అన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శించారు. బీజేపీని నిలువరించడంతో పాటు సీపీఐ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనా సాగని పక్షంలో పోరాటం చేస్తామని అన్నారు.

## బేషరతుగా రైతు రుణమాఫీ జరగాలి

### రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలు

### చేర్యాలలో ధర్నాకు దిగిన ఎమ్మెల్యే పల్లా

జనగాం,ఆగస్ట్ 23 : రైతుల రుణమాఫీ విషయమై బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోంది. రైతులకు షరతులు లేకుండా పంట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు 2లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పలు సభల్లో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ 1లక్ష రూపాయలే రుణమాఫీ చేస్తే.. 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే 18వేల కోట్లు ఖర్చు కూడా కాలేదని పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కొండంత అని.. అమలు చేస్తున్నవి రవ్వంత అని ఎద్దేవా చేశారు.. పూటకో మాట చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. నేటికీ హరీష్ రాజీనామాపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని... దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మొదట రుణమాఫీకి 48వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి.. మరోసారి 31వేల కోట్లు చేస్తున్నాం అని చెప్పి.. 17వేల కోట్ల రుణమాఫీ చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారని పల్లా రాజేశ్వర రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు పక్కనబెట్టి తిట్ల పురాణం అందుకున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో జరిపిన మీటింగులో 17వేల కోట్లు బ్యాంకులకు పంపిస్తే కేవలం 7500 కోట్లు రుణమాఫీ చేసినం అని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసేందుకు అడ్డురాని ఆంక్షలు సన్నకారు రైతులకు రుణమాఫీ చేసేందుకు అడ్డు వస్తున్నాయా? అని నిలదీశారు. ఈూష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలోనూ 30శాతంకి పైగా రుణమాఫీ కాలేదన్నారు. ఏ గ్రామంలోనైన కనీసం 60శాతం పైన రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ఏ సవాల్ కైనా సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, అధికారులకు ఏం రోగం వచ్చిందని జనగామ నియోజకవర్గంలోని ఏ ఒక్క చెరువును నింపడం లేదని పల్లా రాజేశ్వరరెడ్డి ప్రశ్నించారు. చెరువుల్లో నీరు లేక నార్లు ఎండిపోయి రైతన్నలు అరగోసలు పడుతున్నా ప్రభుత్వానికి సిగ్గు అనిపిస్తలేదన్నారు. అధికారులకు రెండు రోజుల టైం ఇస్తున్నామని.. రెండు రోజుల్లో చెరువులు నింపకపోతే రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించి చెరువులను నింపుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఒకటే పంట సాగు చేసే పోడు రైతులకు సైతం రెండు పంటలకు రైతు బంధు ఇచ్చామని పేర్కొన్నారు. ట్యాక్స్ పేయర్ల పేరుతో రైతు బంధు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులను రాజులుగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్లను చేస్తోందని పల్లా రాజేశ్వరరెడ్డి విమర్శించారు.

## రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ

### గోధుమలను కూడా పంపిణీ చేసే ఆలోచన

### అధికారులతో సమీక్షలో మంత్రుల నిర్ణయం



హైదరాబాద్,ఆగస్ట్ 22 : రాష్ట్ర ప్రజలకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు. సన్నబియ్యంతో పాటు సబ్సిడీ ధరలకు గోధుమలు పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీపై అధికారులతో మంత్రి చర్చించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లను మంత్రి హెచ్చరించారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేది లేదని, డీలర్‌షిప్‌ను రద్దు చేయడమే కాకుండా జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత లోపించిందని.. సరిపడా బియ్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ సమస్యలను పరిష్కరించి పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత మెరుగుపడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అంత్యోదయ కార్డుల సంఖ్యను పెంచే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. మహాలక్ష్మీ పథకానికి సంబంధించి రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పౌర సరఫరాల శాఖ విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. లబ్దిదారులందరికీ మెసేజ్‌లు పంపి ప్రచారం కల్పించాలన్నారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్న విషయంపై మంత్రి ఆరా తీశారు. వెంటనే ఆ స్థానాలను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.

### నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ అడ్డంకులు లేకుండా ముందుకు సాగాలి

### ఏప్రిల్ కల్లా భూసేకరణ పూర్తి

### అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

నెల్లికల్లు ఎత్తిపోతల పథకానికి భూసేకరణ ఎట్టి పరిస్థితిలలో అడ్డు కాకూడదని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎప్రిల్ మాసంతానికి భూసేకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయంలో నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పురోగతి పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. నల్లగొండ లోకసభ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి,శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి లతో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,చీఫ్ ఇంజినీర్లు అజయ్ కుమార్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ విషయమై రైతులతో త్వరితగతిన సంప్రదింపులు జరిపి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అదే సమయంలో అటవీశాఖ భూములకు అదనంగా చెల్లించాల్సిన చెల్లింపుల విషయమై ఆయన ప్రస్తావిస్తూ అందుకు సంబంధించిన ప్రతిపాదనలము వెంటనే పూర్తి చేయాలన్నారు. ౹÷ండింగ్ లో ఉన్న 23 కోట్ల విద్యుత్ బకాయిలతో పాటు పెరిగిన విద్యుత్ బకాయిల ప్రతిపాదనలు తక్షణమే పంపాలని ఆయన అధికారులకు చెప్పారు. అదే విదంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనపరమైన అనుమతులు తీసుకోవడంతో పాటు మొత్తం ఐదు చెక్ డ్యామ్ లకు తక్షణమే టెండర్ల పక్రియ పూర్తి చేయాలన్నారు.ఏ.యం.ఆర్.పి పరిధిలోని లో లెవల్ కెనాల్ లో జంగిల్ కటింగ్ వెంటనే మొదలు పెట్టాలని ఆయన చెప్పారు. దాంతో పాటుగానే యన్.యస్.పి కెనాల్ పరిధిలో ఉన్న మరమ్మతులను గుర్తించి వెంటనే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చివేతలే

### కెటిఆర్ ఫామ్‌హౌజ్ కూల్చడం ఖాయం

### మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఆగస్ట్ 21 : అక్రమ నిర్మాణాలు కెటిఆర్ లేదా ఇతర ప్రముఖులు కలిగి ఉన్నా కూల్చివేయడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎంకు అసలు ఫామ్ హౌస్ ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా అధికారులు కూల్చివేస్తారని మంత్రి హెచ్చరించారు. సినిమా యాక్టర్ల బిల్డింగులు అక్రమంగా నిర్మించినట్లు తేలితే వాటిని కూడా వదిలే ప్రసక్తే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇకపై కేటీఆర్, హరీశ్‌ను బీజేపీ లీడర్లనే పిలవాలంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు తెలుసంటూ మంత్రి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆయన హితవుపలికారు. కేటీఆర్ యువకుడని ఆయనకు ఏమైనా అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఆయణ్ని చూస్తేనే జాలి వేస్తోందంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేళ్లల్లో ఒక్కసారి కూడా అంబేద్కర్‌కి దండ వేయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కలిస్తేనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ లాగా తాము దొంగ దీక్షలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దేశం కోసం మాంసపు ముద్దయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెడితే తప్పేంటని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటును బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. వాజ్ పేయి విగ్రహం పెడితే మంచిదేనని, మంచి స్థలం దొరికితే ఆయన విగ్రహాన్నీ పెడతామన్నారు. ఇక కేటీఆర్ తన జీవితంలో సర్పంచ్ కూడా కాలేరని విమర్శించారు. గురువారం రోజున బీఆర్ఎస్ నిర్వహించే ధర్నాకు కనీసం వెయ్యి మంది రారంటూ మంత్రి ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## గద్దర్ అవార్డ్స్ కమిటీ ఏర్పాటు

### ఛైర్మన్‌గా దర్శకుడు నర్సింగరావు

హైదరాబాద్,ఆగస్ట్ 22 : కళాకారులకు ప్రభుత్వం తరపున లభించే పురస్కారమైన నంది అవార్డ్స్ స్థానంలో గద్దర్ అవార్డ్స్ ఇవ్వడానికి నిర్ణయించిన ప్రభుత్వం కమిటీని నియమించింది. కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పక్కన పెట్టేయగా.. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. అదే పురస్కారాన్ని పేరు మార్చి 'గద్దర్ అవార్డ్స్'పేరిట ఇకపై కళాకారులకు ఇవ్వబోతున్నట్లుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రకటన వచ్చిన తర్వాత టాలీవుడ్ నుంచి సరైన స్పందన రాలేదు. వె ౦గాస్టార్ చిరంజీవితో పాటు ఒకరిద్దరు తప్ప ఎవరూ స్పందించలేదు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తంగా చేయగా.. వెంటనే మెగాస్టార్ చిరంజీవి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. టాలీవుడ్ తరపున ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఈ విషయ-౦మై దృష్టి సారించాలని కోరారు. చిరంజీవి కోరిక మేరకు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, మరియు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఈ విషయంపై స్పందిస్తూ.. అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఆ అవార్డ్స్ విధివిధినాలపై ఎలా ముందుకు వెళ్లాలనేది ఆలోచిస్తున్నామని టాలీవుడ్ తరపున రేవంత్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల విషయమై.. ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఎవరెవరు ఉన్నారనేది కూడా అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఈ కమిటీ.. గద్దర్ అవార్డుల లోగో, విధి విధానాలు, నియమ నిబంధనలను రెడీ చేయనుంది. ఈ అవార్డుల కమిటీకి ఛైర్మన్‌గా బి.నర్సింగరావు, వైస్ ఛైర్మన్‌గా దిల్ రాజు ఉండగా.. కమిటీ సలహాదారులుగా కె. రాఘవేంద్రరావు, అందెశ్రీ, తమ్మారెడ్డి భరద్వాజ, అల్లు అరవింద్, గుమ్మడి వెన్నెల, తనికెళ్ల భరణి, డి.సురేష్ బాబు, చంద్రబోస్, నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్ శంకర్, బలగం వేణు వంటివారిని సెలక్ట్ చేశారు. వీరంతా కలిసి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న గద్దర్ అవార్డ్స్‌పై కూలంకషంగా చర్చించి.. తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేయనున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే.. త్వరలోనే 'గద్దర్ అవార్డ్స్'కు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 ఆగస్టు 2024





# మహిళల సామాజిక భద్రతకు కృషి

## డ్రగ్స్ వల్లనే మహిళలపై అఘాయిత్యాలు

## మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్ 21 : మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు.
మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు.
మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. 'అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం' అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు. టీసేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ యాప్‌ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయన్నారు. టీసేఫ్ యాప్‌కు మరింత ప్రచారం కల్పిస్తామన్నారు. ఆటోలు, క్యాబుల్లో టీ సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తామన్నారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

# అమెరికాలో తెలుగు యువకులపై వ్యభిచారం అభియోగం

## ఐదుగురు తెలుగు యువకులు అరెస్ట్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 22 : దేశం కానీ దేశంలో ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళ్లి న తెలుగుయువకులు వ్యభిచారం కేసుల్లో చిక్కుకోవడం కలకలం సృష్టించింది. స్థానిక చట్టాలపై అవగాహనా రాహిత్యంతో చేసిన పనులకు కటకటాల పాలయ్యారు. రెండు రోజుల క్రితం ఆగస్ట్ 22 తెల్లవారుజామున టెక్సాస్ పోలీసులు జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో 18మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో పలువురు వ్యభిచారం చేస్తూ పట్టుబడినట్లు అభియోగాలు మోపారు. టెక్సాస్ పోలీసులు పట్టుకున్న వారిలో ఐదుగురు తెలుగు యువకులు సహా, ఏడుగురు భారతీయులు ఉన్నారు. మిగిలిన వారిలో ఇతర దేశాలకు చెందిన వారు ఉన్నారు. టెక్సాస్‌లోని డెంటన్‌కు చెందిన ఐదుగురు తెలుగు యువకులతో సహా ఏడుగురు భారతీయులను వ్యభిచార కార్యకలాపాలపై నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. డెంటన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం నిర్వహించిన వ్యభిచార కార్యకలాపాల నిరోధక స్టింగ్ ఆపరేషన్‌లో ఐదుగురు తెలుగు మూలాలు ఉన్న వ్యక్తులతో సహా ఏడుగురు భారతీయులు అరెస్ట్ అయ్యారు. అభియోగాలు ఎదుర్కొంటున్న వారిలో ఒకరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న వారిని లైంగిక చర్యల కోసం అభ్యర్థించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.అమెరికాలో వ్యభిచారం ఆరోపణలతో అరెస్టైన వారిలో టెక్సాస్‌లోని డెంటాన్‌కు చెందిన బండి నిఖిల్, గల్లా మోనిష్, లిటిల్ ఎమ్‌కు చెందిన అమిత్ కుమార్, డెంటాన్‌కు చెందిన కుమ్మరి నిఖిల్, జైకిరణ్ రెడ్డి, రాయపాటి కార్తీక్, శ్రేష్టనబీన్ ఉన్నారు. డెంటన్ కౌంటీలో వ్యభిచారాన్ని అరికట్టడానికి ఉద్దేశించిన స్టింగ్ ఆపరేషన్ లో నార్త్ టెక్సాస్‌కు చెందిన 18 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు గత మంగళవారం టెక్సాస్ షెరీఫ్ కార్యాలయం వార్తా ప్రకటన విడుదల తెలిపింది. ఈ ఆపరేషన్‌కు హాయ్‌ల్యాండ్ విలేజ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మద్దతు ఇచ్చినట్టు వివరించారు. ఈ ఆపరేషన్ సమీపంలోని నగరాలకు చెందిన ఇతర వ్యక్తులపై ఆరోపణలకు దారితీసింది. వ్యభిచారాన్ని కోరడం టెక్సాస్ రాష్ట్ర చట్టాల ప్రకారం జైలు శిక్షలకు అర్హమైన నేరంగా వర్గీకరించారు. మైనర్‌తో లైంగిక సంబంధం కోసం అభ్యర్థించడం రెండవ డిగ్రీ నేరంగా పరిగణిస్తారు. అరెస్టును తప్పించుకోవడం, చట్టవిరుద్ధంగా ఆయుధాన్ని తీసుకెళ్లడాన్ని క్లాస్ %ూ% దుష్ప్రవర్తనగా పరిగణిస్తారు. టెక్సాస్‌లో భారతీయ యువకుల అరెస్టులు స్థానిక సమాజంలోని ఆందోళనలను హైలైట్ చేశాయి. ముఖ్యంగా డెంటన్‌లోని అభియోగాలకు గురై అరెస్టైన వ్యక్తులలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. వ్యభిచార కార్యకలాపాలలో నిమగ్నమైన ఇతరులను గుర్తించేందుకు మానవ అక్రమ రవాణా విభాగం ద్వారా స్టింగ్ ఆపరేషన్ నిర్వహించినట్టు షెరీఫ్ కార్యాలయం వివరించింది. భారతీయ యువకులు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి వ్యభిచార కార్యకలాపాల్లో అరెస్టు కావడం సంచలనం సృష్టించింది.

# సంజయ్ రాయ్‌కి వికృతమైన సెక్స్ అలవాట్లు.. !!

## సైకో అనాలిసీస్‌లో బైటపడ్డ విస్తుపోయే విషయాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్ 22 : కోల్ కతా జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికి కూడా ఈ ఘటనపై దేశంలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కోల్ కతా హైకోర్టు ఆదేశాల మేరకు నిందితుడు సంజయ్ రాయ్ కు సీబీఐ సైకోఅనాలిసిస్ నిర్వహించినట్లు తెలుస్తోంది. దీనికోసం కోల్ కతా నుంచి ప్రత్యేక సిబ్బంది వచ్చారు. అయితే.. నిందితుడు సంజయ్ రాయ్ అత్యంత వికృతమైన లైంగిక అలవాట్లు కల్గి ఉన్న విషయం బైటపడింది. అంతేకాకుండా.. అతను జంతువుల కన్నా.. హీనంగా ప్రవర్తించేవాడని, పోర్న్ వీడియోలు చూడటానికి అలవాటు పడి, దారుణంగా ప్రవర్తించేవాడనే విషయం కూడా బైటపడింది. అతను అధికారులు టెస్టులు చేస్తున్నప్పుడు ఏ మాత్రం.. తప్పు చేసినట్లు బాధపడకుండా.. మాట్లాడినట్లు తెలుస్తోంది. అతనిలో ఎలాంటి పశ్చాత్తాప భావన కూడా లేదని తెలుస్తోంది. దీంతో అతని మాటలు విన్న అధికారులు సైతం.. విస్తుపోయారంట. ఈ నేపథ్యంలో అతని వద్ద నుంచి స్టేట్ మెంట్ ను రికార్డును చేసిన పోలీసులు సీల్డ్ కవర్ లో సుప్రీంకోర్టు ధర్మాసం ముందు ఉంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఘటన జరిగిన ముందు రోజు రాత్రి.. నిందితుడు వేశ్యలు ఉండే చోటకు వెళ్లినట్లు కూడ తెలుస్తోంది. ఈ ఘటనపై మరోసారి సుప్రీంకోర్టులో వాదనలు నడవనున్నాయి. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తోపాటు, జస్టిస్ జేడీ పార్థీవాలా, మనోజ్ మిశ్రా తో కూడిన బెంచ్ ఆగస్టు 20 న ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. ఆ తర్వాత సుప్రీం కోర్టు ఘటనపై తీవ్రంగా పరిగణించింది. వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులు, ఆర్ జీ కర్ ఆస్పత్రిపై కూడా కోర్టు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది.పోలీసులు కేసునమోదుకు ఆలస్యం చేయడం, క్రైమ్ జరిగిన ప్రదేశాన్ని పోలీసులు ఎందుకు సీల్ చేయలేదని ఫైర్ అయ్యింది. ఆర్ జీ కర్ ఆస్పతిలో.. దుండగులు ప్రవేశించి అల్లర్లు జరిగితే.. సర్కారు వైఫల్యం కూడా ఉందని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

## మంత్రి దామోదరను కలిసి విన్నవించిన మందకృష్ణ



హైదరాబాద్,ఆగస్ట్ 21 : ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాష్ట్రంలో త్వరితగతిన అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కోరారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహతో మందకృష్ణ మాదిగ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల శామ్యూల్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో త్వరితగతిన అమలయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాలని శాసనసభ్యులు, దళిత మేధావులు, సామాజికవేత్తలు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులు, సామాజికవేత్తలు చేసిన విజ్ఞప్తిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో అమలుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మేధావులు ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్ కుమార్ ముంజగళ్ళ, బాపిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య మాదిగ, గోవింద్ నరేష్‌లు పాల్గొన్నారు.



# ఇన్‌ఫార్మర్ నెపందో మహిళా మావోయిస్ట్ హత్య

## దారుణంగా చంపి రోడ్డున పడేసిన మావోలు

భద్రాచలం,ఆగస్ట్21 : పోలీసు ఇన్‌ఫార్మర్నెపంతో ఓ మహిళా మావోయిస్టును మావోయిస్టులు దారుణంగగా హతమార్చారు. ఆమె మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చెన్నాపురం సమీపంలో బుధవారం ఉదయం వదిలి వెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని బాలాజీ నగర్ కు చెందిన బంటి రాధ అలియాస్ నీల్సో(34) కొన్నేళ్ల క్రితం మావోయిస్టు పార్టీలో చేరి చురుకుగా పనిచేస్తుండడంతో పార్టీ ఆమెకు పలు కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో ఇన్‌ఫార్మర్‌గా మారి తమ సమాచారం పోలీసులకు చేరవేస్తుందనే నెపంతో ఆమెను మావోయిస్టులు హతమార్చారు. మృతదేహాన్ని తీసుకొచ్చి చెన్నాపురం సమీపంలో వదిలి వెళ్లారు. అయితే నీల్సో మృతదేహం వద్ద ఆంధ్రా-ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణెళిశ్ పేరుతో లేఖ వదిలి వెళ్లారు. విప్లవ ద్రోహి నీల్సో అని, అందుకే ఆమెను హతమార్చినట్లు లేఖలో పేర్కొన్నారు. కాగా.. విషయం తెలుసుకున్న చర్ల సీఐ రాజువర్మ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కు పంచనామా నిమిత్తం తరలించారు.

# రుణమాఫీతో మతి భ్రమించిన బిఆర్ఎస్ నేతలు

## పంఆయితీ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పడం ఖాయం

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి,ఆగస్ట్ 22 : రైతులకు రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చూసి బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారం ఇలాగే కొనసాగితే... రేపు వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి అయితే ఉండదన్నారు. ఆ ఎన్నికల్లో సైతం ఆ పార్టీకి గుండు సున్నా ఫలితాలే వస్తాయని బీర్ల ఐలయ్య జోస్యం చెప్పారు. మా ఇంటి ఇలవేల్పు యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామి అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ముసుగులో ప్రజలను మోసం చేసిన వారు.. యాదాద్రికి వచ్చినందుకే ఐదు ట్యాంకులతో శుద్ధి చేస్తున్నామని వివరించారు. గురువారం యాదాద్రిలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పావలా చొప్పున నాలుగు సార్లు రైతు రుణ మాఫీ చేసి.. రూ. 8500 కోట్ల మేర రైతులకు ఎగనామం పెట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో రైతులను బీఆర్ఎస్ నేతలు ఏ మాత్రం పట్టించుకో లేదన్నారు. అంతేకాదు.. రైతుల పేరుతో రాజకీయానికి సైతం తెర తీశారంటూ ఆ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం మిత్తి కడుతుందని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో రైతుల కోసం 27 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ చేశారని వివరించారు. దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేసినందుకే ప్రజలు.. ఇంటికి పరిమితం చేసిన విషయాన్ని మరవ వద్దంటూ బీఆర్ఎస్ నేతలకు బీర్ల ఐలయ్ హితవు పలికారు. తెలంగాణ ప్రజల సెంటిమెంట్‌తోనే వరుసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించారని.. అందుకే ఆ పార్టీ నేతలను ఇంటికే పరిమితం చేశారని ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య వివరించారు.

# టిడిపిలో చేరిన ముగ్గురు కార్పోరేటర్లు

## ఎంపి కేశినేని చిన్ని సమక్షంలో చేరిక

విజయవాడ,ఆగస్ట్ 22 : రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై కొట్టడం రాజకీయ నాయకులకు తంతుగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న, మొన్నటి వరకు ఐదేండ్ల పాటు అధికారంలో ఉన్న వైసీపీ నేడు అధికారం కోల్పోవడంతో కూటమిలోకి వరుస కడుతున్నారు. విశాఖలో సుమారు 15 మందికి పైగా వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేన పార్టీలోకి మారిని సంగతి తెలిసిందే. తాజాగా విజయవాడలోనూ వైసీపీ నాయకులు అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. గురువారం విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో ముగ్గురు కార్పొరేటర్లు మైలవరం రత్నకుమారి, మైలవరం లావణ్య, హర్షద్‌తో పాటు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ నగరం అభివృద్ధి కోసం అనేక మంది టీడీపీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో విజయవాడలో విపక్షపార్టీలకు కార్యకర్తలు దొరకడం కష్టమని పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఆర్ఎస్ఎస్‌పై వ్యాఖ్యలు

## సిఎం రేవంత్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,ఆగస్ట్ 22 : తెలంగాణ హైకోర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. లోక్ సభ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెం సభలో భారతీయ జనతా పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలకు ఈ నోటీసులు ఇచ్చారు.దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్లను ఎత్తేసేందుకు బిజెపి కుట్ర పన్నుతోందని, రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని నాడన్నారు. అంతేకాక 1925 నాటికల్లా దేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు ఆర్ఎస్ఎస్ ప్రతినబూనిందన్నారు. ఆ కుట్రలో భాగంగానే దేశాన్ని హిందూ దేశంగా మార్చబోతున్నారని అన్నారు. బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.ఈ వ్యాఖ్యలపై బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. అయితే కింది కోర్టులు పదేపదే వాయిదా వేస్తుండడంతో వెంకటేశ్వర్లు ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు నాంపల్లి కోర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది.

# స్పోర్ట్స్ అథారిటీ లోగోను ఆవిష్కరించిన సిఎం

హైదరాబాద్,ఆగస్ట్ 22 : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలో సిఎం రేవంత్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, కమిషన్ చైర్మన్ శివసేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జాక్వెలిన్ హ్యూ భేటీ

## సిఎంను కలిసిన యూనిసెఫ్ ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్ట్ 22 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ గురువారం సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడిని అందించే కొత్త వంగడాలపై పరిశోధనలు చేపట్టాలని ఈ సందర్భంగా డీజీ డాక్టర్ జాక్వెలిన్ హ్యూకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి ఉపయోగపడేలా పరిశోధనలు ఉండాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఇక్రిశాట్‌ను ఓ సారి సందర్శించాలంటూ జాక్వెలిన్ చేసిన విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సాధ్యమైనంత త్వరలో ఇక్రిశాట్‌ను సందర్శిస్తానని డీజీ డాక్టర్ జాక్వెలిన్‌కు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌ను సచివాలయంలో యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ జెలెలమ్ బి.
టఫెస్సీ మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 23 ఆగస్టు 2024




# తిరుమల బ్రహ్మోత్సవాలకు భారీగా ఏర్పాట్లు

## సిఫార్సు లేఖలపై దర్శనాలను అనమతి నిరాకరణ

తిరుమల,ఆగస్ట్ 22 : అక్టోబర్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పది రోజుల పాటు అన్ని రకాల ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జిత సేవలతో పాటు బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అక్టోబర్4వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు టీటీడీ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. శ్రీవారి దర్శనం కోసం ప్రతిరోజు వేలాది మంది భక్తులు వెళ్తుంటారు. సర్వదర్శనంతో పాటు రూ.300, బ్రేక్ దర్శనం అందుబాటులో ఉంటుంది. వీఐపీలు, వీవీఐపీల సిఫార్సు లేఖలపై ప్రత్యేక దర్శన సదుపాయం కల్పిస్తారు. అయితేఇప్పటికే టీటీడీ జెఈవో వెంకయ్య చౌదరి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మత్సవాల సందర్భంగా తిరుమలలో అధిక రద్దీ ఉంటుంది. భక్తులు సాధారణ రోజులకంటే రెట్టింపు సంఖ్యలో వస్తారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక దర్శనాలను రద్దు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, ఎన్‌ఆర్‌ఐలు, చిన్నపిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సిఫార్సు లేఖలను టీటీడీ అధికారులు స్వీకరించరు. పది రోజుల పాటు భక్తులంతా సర్వదర్శనం క్యూలైన్‌లోనే శ్రీవారిని దర్శనం చేసుకోవల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా వీవీఐపీలు స్వయంగా వస్తే మాత్రం వారికి ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పిస్తారు. అక్టోబర్4న ధ్వజారోహణతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభ మవుతాయి. 8వ తేదీన గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహిస్తారు. ధ్వజరోహణ సందర్భంగా ధ్వజస్తంభంపై గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాల కు ఆహ్వానిస్తారు. వేద పండితులు మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టీటీడీ అటవీశాఖ 2 వారాల ముందునుంచే కసరత్తు చేస్తుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవలు ఉంటాయి.

# ఎవరికి వారే రెడ్‌బుక్ పేరిట విధ్వంసం

## శాంతభద్రతలు పూర్తిగా విఫలం

## చంద్రబాబు సర్కార్‌పై మరోమారు జగన్ విమర్శలు

అమరావతి,ఆగస్ట్ 22 : రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ పనితీరుపై ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మరోమారు మండిపడ్డారు. టీడీపీలో ఎవరిస్థాయిలో వాళ్లే రెడ్‌బుక్ పేరిట విధ్వంసాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురువారం, వైసీపీ లీగల్ సెల్ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువ-య్యాయని, న్యాయం, ధర్మం ఎక ్కడా కనిపించడం లేదని ఆరోపించారు. బాధితులు పోలీసుస్టేషన్‌కు వెళ్తే ఎదురు కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పత్రాలు కాలిపోతే వైసీపీ శ్రేణులే కారణమంటూ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ ఘటనలకు టీడీపీ నాయకులే చేసి ఆ నెపాన్ని వైసీపీపై రుద్దుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో పోటీ చేసిన పెద్దారెడ్డిని అడుగుపెట్టనీయకుండా టీడీపీ మూకలు దాడులు చేశారని, మురళి అనే కార్యకర్త మీద దాడులు చేసి, ఇంటిని తగలబెట్టారని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని, బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. వైసీపీ పాలనలో న్యాయవాదుల సంక్షేమానికి వంద కోట్ల రూపాయల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు. కొత్తగా వృత్తిలోకి వచ్చే న్యాయవాదులకు మూడు సంవత్సరాల పాటు ప్రతి ఆరు నెలలకొకసారి రూ. 30వేల చొప్పున అందించిన ఘనత వైసీపీదేనని పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో ప్రస్తుతం ఒక మాజీ ఎమ్మెల్యే తన సొంత ఇంటికి వెళ్లే పరిస్థితులు కూడా లేవని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడిపత్రిలో జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ అని గురువారం తన 'ఎక్స్' ఖాతాలో ఓ సందేశం పోస్ట్ చేశారు. ఎస్పీకి సమాచారం ఇచ్చి వెళ్లినా టీడీపీ మూకలు అడ్డుకున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకుడి ఇంటిని తగలబెట్టాయి, వాహనాలను ధ్వంసం చేశాయి. కిందిస్థాయిలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే, నేరం చేయాలంటేనే భయపడాలంటూ పైన ఉన్న చంద్రబాబు కబుర్లు చెప్తున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏముంటుందని వైఎస్ జగన్ విమర్శించారు.

# జిల్లా వ్యాప్తంగా రైతులతో నిరసనలు

## 2లక్షల మాఫీ అందరికీ వర్తించాలని డిమాండ్

నిజామాబాద్,ఆగస్ట్ 23 : రుణమాఫీ పేరిట రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ పార్టీ సమం భేరి మోగించింది. అన్నదాతలకు అండగా, ఆంక్షలు లేని రుణమాఫీ అమలు కోసం నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమైంది. గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టారు. బాల్కొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నేతృత్వంలో ధర్నాలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఆధ్వర్యంలో, కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో ధర్నా చేసారు. బాన్సువాడలో మాజీ ఎమ్మె ల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నేతృత్వంలో, ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జుక్కల్‌లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. కార్యక్రమాలకు పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు అయ్యారు. ఇదిలా ఉండగా రైతులకు మద్దతుగా చేపడుతున్న ధర్నాను అడ్డుకునేందుకు సర్కారు యత్నిస్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఆరోపించారు. ధర్నాలో పాల్గొనవద్దని మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులకు పోలీసులు నోటీసులు జారీచేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వివాదాస్పదంగా మోడీ నిర్ణయాలు

దేశవ్యాప్తంగా విపక్షాలు మోడీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం వచ్చినా పోరాటానికి దిగుతున్నాయి. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గురువారం హిండెన్ బర్గ్ వెల్లడించిన నివేదికపై చర్యలకు కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. ఆదానీ వ్యవహారంపై చర్చించాలని, జెపిసి వేయాలని పట్టుబడుతోంది. పార్లమెంట్ సమావేశాలు ము-ుగిశాయో లేదో, ఆగస్టు 10న అదానీ స్టాక్ మార్కెట్ వ్యవహారంలో హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన తాజా అంశాలతో ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయాయి. అదానీ గ్రూప్ సంస్థలు తమ షేర్లను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించిన విదేశీ నిధుల్లో సెబి చైర్మన్, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని వచ్చిన ఆరోపణల ఆధారంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ ఆరోపణలపై జేపీసీ ఏర్పాటుకు డిమాండ్ చేసింది. అదే సమయంలో కులజనగణన. రిజర్వేషన్లపై కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. మరో మూడు నెలల్లో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాలు కమలనాథులను చీకాకు పెట్టేందుకు ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని నిర్ణయించాయి. వీటిలో ఒక్క విషయంలో మాత్రం మోడీ వెనక్కి తగ్గారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత కూడా దూకుడు రాజకీయాలు మొదలు పెట్టినన మోడీ ఏకపక్ష నిర్ణయాలతో సాగుతున్నారు. దీంతో ఇప్పుడు ఒక్క విషయంలో మాత్రం వెనక్కి తగ్గక తప్పలేదు. అదికూడా సొంత ఎన్‌డిఎ పక్షాల నుంచి వచ్చిన వ్యతిరేకత వల్లనే అని గ్రహించాలి. విపక్ష కాంగ్రెస్ వ్యతిరేకించినా పెద్దగా పట్టించుకోలేదు. కానీ సొంత పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో మోడీ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రాజకీయాల్లో అదును చూసుకుని ఎదురు దాడులు చేయడం మాత్రమే కాదు, అవసరమైనప్పుడు వెనక్కు తగ్గడం కూడా అవసరం. మోడీ ఇప్పుడు ఈ విధానం అవలంబించినా.. నమ్మడానికి లేదు. ఎందుకంటే పదేళ్లుగా మోడీ ఎదురులేకుండా రాజ్యమే లారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో మధ్యస్థాయి పోస్టుల్లో సివిల్ సర్వీసు అధికారులను కాకుండా బయటి నుంచి వ్యక్తులను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన విడుదల చేసిన మూడు రోజుల్లోనే మోదీ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. దాదాపు 45 జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన చేసిన వెంటనే కాంగ్రెస్‌తో పాటు బీజేపీ మిత్రపక్షాలు కూడా విరుచుకుపడడంతో వెనక్కి తగగ్ని పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయం రాజ్యాంగం కల్పించిన దళితులు, ఓబీసీలు, ఆదివాసీల రిజర్వేషన్లకు వ్యతిరేకమని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శించారు. బయటి వ్యక్తులను నియమించడం యుపిఎస్‌సి పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన యువకుల హక్కులను దోపిడీ చేయడమేనని, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం లభించకుండా చేసేందుకే ఈ నియామకాలు చేస్తున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. ఎన్డీఏ మిత్రపక్షాలు జనతాదళ్ (యు), లోక్ జనశక్తి (రాంవిలాస్) కూడా ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొమ్మని కోరాయి. అయితే టిడిపి లాంటి పార్టీలు దీనిని పట్టించుకోలేదు. చంద్రబాబు ఏ విషయంలోనూ ఇప్పుడు మోడీని విమర్శించదల్చు కున్నట్లుగా లేదు. అందుకే జిఎస్టీపైనా కూడా నోరు మెదపడం లేదు. మోడీ దృష్టిలో అనుంగు శిష్యుడుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా ఉంది. ఈ క్రమంలో మోడీ కాంగ్రెస్‌తో పాటు, సొంత కూటమి నేతలు కొందరు నిలదీయడంతో వెనక్కి తగ్గారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయానికి అనుగుణం గా నియామకాలు జరగాలని అభిలషిస్తు న్నందువల్ల బయటినుంచి వ్యక్తుల నియామకానికి సంబంధించి ప్రకటన వెనక్కు తీసుకోవాలని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ యుపిఎస్‌సి చైర్మన్‌కు లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోడీ ఆదేశల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కూడా కేంద్రమంత్రి ప్రకటించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణ బిల్లు, సాగు చట్టాలు, డేటా సంరక్షణ బిల్లు, బ్రాడ్ కాస్ట్ బిల్లుతో పాటు పలు నిర్ణయాలను వెనక్కు తీసుకోవల్సి వచ్చింది. బయటి వ్యక్తులను నియమించాలన్న విషయాన్ని కాంగ్రెస్ హయాంలో కూడా పరిశీలించారని, మోదీ ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్ అమిత్ మాలవీయ రాహుల్‌ను విమర్శించిన రెండు రోజులకే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం గమనార్హం. త్వరలో ఎన్నికలు జరగనున్న హర్యానాలో తమ విజయానికి ఓబీసీలు, దళితులపై పూర్తిగా ఆధారపడుతున్న బీజేపీ రాహుల్ విమర్శతో వెంటనే వెనక్కు తగ్గాల్సి వచ్చిందనడంలో సందేహం లేదు. అంతేగాకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నా మిత్రులకు కోపం వస్తుందన్న భయం కూడా కొద్దిగా ఉండివుంటుంది. దేశంలో మాత్రమే కాదు, మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా సవాళ్లు ఎదుర్కోవల్సి వస్తున్నది. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు తర్వాత ఆ దేశ ప్రధానమంత్రి హసీనాకు ఆశ్రయం కల్పించడం భారత్‌కు సమస్యాత్మకంగా పరిణమించింది. ఆమెను ఏ దేశానికి పంపించాలో తెలియక మనం సతమతమవుతుండగా యుద్ధ నేరాల క్రింద ఆమెను విచారించేందుకు బంగ్లా తిరిగి పంపాలని ఆ దేశం నుంచి డిమాండ్ వస్తోంది. ఇక అమెరికాలో అత్యంత కీలకమైన నాటో శిఖరాగ్ర సమావేశం జరుగుతున్న సమయంలోనే మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించి పుతిన్‌ను కౌగలించుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రధానాంశంగా నాటో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న తరుణంలో మోదీ తన రష్యా పర్యటనను వాయిదా వేసుకోవాలని అమెరికా కోరినప్పటికీ ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. మోదీ పుతిన్‌ను గాఢంగా కౌగలించుకున్న దృశ్యాలు విడుదలైన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తంగా దేశీయంగా పలు ప్రజా సంక్షేమ నిర్ణయాలు తీసుకుంటే తప్ప మోడీ పట్ల మళ్లీ ఆదరణ పెరగదు. ఇదేవిధంగా మొండిగా పోతే మాత్రం మోడీ త్వరలోనే సమస్యలు ఎదుర్కోక తప్పదు.

# కోల్‌కతా హత్యాచార ఘటనపై స్టేటస్‌కో రిపోర్ట్

## క్రైమ్ సీన్ మొత్తంగా మార్చేశారన్న సిబిఐ

## దర్యాప్తు సవాల్‌గా మారిందని వెల్లడి

## రేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే యత్నం

## సుప్రీంకు కీలక వివరాలు వెల్లడించిన సిబిఐ

## డాక్టర్లు విధుల్లో చేరాలని సిజెఐ సూచన

న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 : కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్యురాలిపై హత్యాచార ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా విచారిస్తోంది. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన సీబీఐ గురువారం కోర్టుకు స్టేటస్ రిపోర్ట్ సమర్పించింది. ఇందులో కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. తాము వెళ్లేసరికి క్రైమ్ సీన్ మొత్తాన్ని మార్చేశారని సీబీఐ ఆరోపించింది. 'ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన 5 రోజుల తర్వాత దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. దీంతో ఇప్పుడు దర్యాప్తు సవాల్‌గా మారింది. మేం ఐదు రోజుల తర్వాత ఘటన జరిగిన ఆసుప్రతికి వెళ్లేసరికి క్రైమ్ సీన్‌ను మార్చినట్లు గుర్తించాం. ఇక బాధితురాలి దహన సంస్కారాలు పూర్తి చేసిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదుచేయడం దిగ్భ్రాంతికరం. తొలుత ఆమెది ఆత్మహత్య అని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని అనుమానించిన బాధితురాలి సహోద్యోగులు, యువ వైద్యులు వీడియోగ్రఫీకి పట్టుబట్టారు. దీంతో అప్పుడు పోస్ట్‌మార్టంను వీడియో తీశారు' అని సీబీఐ కోర్టుకు వివరించింది. సీబీఐ నివేదికను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలించింది. ఈసందర్భంగా కోల్‌కతా పోలీసుల తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. కేసు నమోదులో లోపాలపై ప్రశ్నల వర్షం కురిపించింది. 'బాధితురాలు తీవ్ర గాయాలతో అర్ధనగ్న స్థితిలో విగతజీవిగా కన్పించింది. అయినా ఆమెది అసహజ మరణం అని రికార్డుల్లో ఆలస్యంగా నమోదుచేయడం తీవ్ర ఆందోళనకరం. అంతేగాక.. అసహజ మరణం అని నమోదు చేయడానికి ముందే పోస్ట్‌మార్టం నిర్వహించడం ఆశ్చర్యంగా ఉంది. శవపరీక్ష జరిగిన 18 గంటల తర్వాత క్రైమ్ సీన్‌ను సీల్ చేశారెందుకు?' అని కోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తీరు అనుమానాస్పదంగా ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసును తొలుత రికార్డుల్లో రాసిన పోలీసు అధికారి తదుపరి విచారణకు కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. నిందితుడి వైద్య రిపోర్ట్‌ను కూడా సమర్పించాలని సీబీఐని సూచించింది. కేసు నమోదులో కోల్‌కతా పోలీసులు ప్రదర్శించిన నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు పెదవి విరిచింది. గత 30 ఏళ్లలో ఇలాంటి లోపాలను చూడలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పోలీసుల తరఫున న్యాయవాదులపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా తరహా వాదనలు ఇక్కడ చేయొద్దని హెచ్చరించింది. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై ఆందోళన చేస్తున్న వైద్యులను విధులకు హాజరుకావాలని సీజేఐ ఆదేశాలు జారీ చేశార ు. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్యుల సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని ట్రైనీ డాక్టర్లు సుప్రీంకోర్టుకు వెల్లడించారు. మొదట విధులకు హాజరుకావాలని సీజేఐ సూచించారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్ లో రెసిడెంట్ డాక్టర్లను కూడా చేర్చాలని ట్రైనీ డాక్టర్లు పేర్కొన్నారు. రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను ఎన్‌టీఎఫ్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందని న్యాయవాదులు వెల్లడించారు. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో సుప్రీంకోర్టుకు సీబీఐ సంచలన రిపోర్ట్‌ను వెలువరించింది. రరేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సీబీఐ తన రిపోర్టులో పేర్కొంది. తల్లిదండ్రులను సైతం తప్పుదారి పట్టించారని తెలిపింది. శవ దహనం తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సీబీఐ పేర్కొంది. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని వెల్లడించింది. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సీబీఐ స్టేటస్‌కో రిపోర్టును కోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందించారు. సీజేఐ డివై చంద్ర చూడ్ ధర్మాసనం సీబీఐ రిపోర్టును పరిశీలించింది. లోకల్ పోలీసుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు సీబీఐ సేకరించిన ఆధారాలను కోర్టుకు సొలిసిటర్ జనరల్ అందించారు. సీబీఐ అందజేసిన సీల్డ్ కవర్ స్టేటస్ రిపోర్ట్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించింది. ఘటన జరిగిన 5వ రోజు దర్యాప్తు రిపోర్టు తమ చేతికి అందిందని కోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అప్పటికే చాలా వరకూ మార్చేశారని వెల్లడించారు. అయితే ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని బెంగాల్ ప్రభుత్వం తరుపున కపిల్ సిబల్ తెలిపారు. మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతోనే వీడియోగ్రఫీ చేశారన్నారు. అంటే అక్కడ కవర్-అప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు.

# పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన విజయ్

## పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన నటుడు

చెన్నై,ఆగస్ట్ 23 : తమిళ అగ్ర నటుడు, దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను, పార్టీ గుర్తును ఆవిష్కరించారు. చెన్నైలోని టీవీకే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ్, ఆయన తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాతో పాటు.. పార్టీ గీతాన్ని కూడా ఆవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన దళపతి విజయ్.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తమ పార్టీ విధానం ఇదీ అంటూ చాటిచెప్పారు. 'మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సైనికులను ఎప్పటికీ స్మరించుకుంటాం. కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం. వీటి ప్రజలకు అవగాహన కల్పిస్తాం.' అని విజయ్, పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఏడాది ఫిబ్రవరిలో దళపతి విజయ్.. తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకించారు. ఆ సందర్భంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దళపతి.. నేడు తన పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికీ మద్ధతు ప్రకటించని విజయ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పంథాను అనుసరిస్తారనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఏదైనా పార్టీతో పొత్తు పెట్టుకుని ముందుకెళ్తారా? అనేది ఆసక్తి రేపుతోంది.

# సెజ్ ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ

## ఆదేశించిన సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్ 21 : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మాకంపెనీలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ప్రమాదంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి గురువారం అచ్యుతాపురంలో పర్యటించనున్నారు. ఫార్మా కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను, ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించనున్నారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తారు. ప్రమాద ఘటనపై హెల్త్ సెక్రటరీ, సెక్రటరీ ఇండస్ట్రీస్, డైరెక్టర్ ఫ్యాక్టరీస్, కమిషనర్ లేబర్, డైరెక్టర్ బాయిలర్స్, ఎస్డీఆర్ఎఫ్ సహా జిల్లా ఉన్నతాధికారుతో ఎప్పటికప్పుడు సీఎం మాట్లాడి వారికి సూచనలు చేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన 41 మందికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది



ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరిచకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రీమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యాటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

# చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్

స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## శ్రీలీల స్వీయ నియంత్రణ...!

రాఘవేంద్రరావు కొత్త పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఆ సినిమా నిరాశ పరిచిన కూడా హీరోయిన్ గా అందరి దృష్టిని ఆకర్షించింది. మొదటి సినిమాతో ఫ్లాప్ అవ్వడంతో శ్రీలీల కెరీర్ గురించి కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కానీ శ్రీలీల మాత్రం వచ్చిన అవకాశాలను చేసుకుంటూ వెళ్ళింది. రవితేజ తో చేసిన ధమాకా సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలోని మాస్ డాన్స్ తో శ్రీలీల మాస్ ఆడియన్స్ దృష్టిన ఆకర్షించి, వారికి ఫేవరెట్ గా మారింది. ధమాకా వల్ల వరుస ఆఫర్లు వచ్చాయి. ధమాకా హిట్ తర్వాత శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. ఆమె కూడా కథ ల విషయంలో పట్టింపు లేకుండా, దర్శకుడు, హీరో ఎవరు అనే విషయాన్ని పరిగణలోకి తీసుకుని సినిమాలు చేయడం మొదలు పెట్టింది. అయితే కొన్ని సినిమాలు నిరాశ పరచడంతో పాటు, కొన్ని సినిమాలు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాయి. దాంతో శ్రీలీల కొత్త సినిమాల ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్త పాటించాలనే నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ మధ్య కాలంలో తన వద్దకు వచ్చిన కొన్ని ఆఫర్లను సున్నితంగా తిరస్కరించిందట.

ప్రస్తుతం తెలుగు లో రెండు సినిమాలు, తమిళ్ లో ఒక సినిమాను చేస్తున్న శ్రీలీల బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుందని సమాచారం అందుతోంది. హిందీ లో సిద్దార్థ్ మల్హోత్ర కు జోడీగా సినిమాను చేయబోతుంది. ఆ సినిమాను అక్టోబర్ లో ప్రారంభించబోతున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు మిట్టి సినిమా లో కూడా శ్రీలీల నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. ఆ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఇక తెలుగు లో ఈమె నటిస్తున్న సినిమాలు కూడా వివిధ దశల్లో ఉన్నాయి.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986